
కథ

# వెన్నెల మాటాడునా...?

పి.వి.డి.ఎస్. ప్రకాష్

**మదిలో మెదిలే భావాలను మాటసాయంతో మగవారు వ్యక్తీకరిస్తే... అతివలు అతిగా మాటాడక క్రియాత్మకంగా, ప్రతీకాత్మకంగా, కొండొకచో ప్రతీకారాత్మకంగా కూడా అభివ్యక్తీకరిస్తారు. ఆ భాష అర్థం చేసుకునే మగవాడి జీవితం 'తేనెవెన్నెల'. అర్థం చేసుకోలేదో... ఆ పురుషుడు ఇక రుషుడే..**



హైటెక్ సిటీలో అమెరికన్ బాంక్. అందులో ఎగ్జిక్యూటివ్‌గా ఇటీవలే పదవీబాధ్యతలు చేపట్టాడు నరేంద్ర. ఇక అప్పట్నుంచీ నగరంలో ఒంటరిజీవనం. హోటల్ మెతుకులు.

ఫైవ్‌డే వీక్ కాబట్టి శని, ఆదివారాల్లో సొంతూరుకెళ్లి కాస్త ఎంగిలిపడి జిహ్వా చాపల్యాన్ని బతికించుకోవడం.

కొడుకలా నగరంలో ఒంటరిగా ఉంటూ ఉడికీ ఉడకని మెతుకులు కతుకుతూ చాలీచాలని భోజనం చేస్తుంటే నరేంద్ర తల్లితండ్రుల బాధ వర్ణనాతీతం.

పోనీ... నరేంద్ర దగ్గరే ఉండి ఆలనా పాలనా చూద్దామనుకుంటే పల్లెటూర్లో పొలం పనులు, అంతులేని బాధ్యతల బంధనాలు వారిని క్షణం ఖాళీగా ఉండనీయడం లేదు. అందుకే... ఈ ఏడాది ఎలాగైనా నరేంద్రకి పెళ్లిచేయాలనే నిర్ణయానికి వచ్చేసారు. అనుకోవడమే. తరువాయి... పెళ్లిసంబంధాలు వెతకడం ప్రారంభించారు.

ఇక, ఇక్కడ నరేంద్ర స్వహస్తాలతో తన రూం తాళం తానే తీసుకునే దౌర్భాగ్యం నుంచీ వేగిరం తనని తప్పించమని కనిపించని దైవాన్ని భక్తి శ్రద్ధలతో కోరుకునేవాడు. తాను ఇంటికి వెళ్లి కాలింగ్‌బజ్జర్ మోగించగానే గాజుల సంగీతం నేపథ్యంగా జీవన సహచరి

తలుపులు తీసి తనకు ఆహ్వానం పలకాలనే తీయని తలపులెన్నో కంటున్నాడతను.

జడనిండుగా మల్లెలు తురుముకుని, చూపుల దీపాలు వెలిగించుకుని, వంపుసొంపుల హంపి శిల్పంలా తనకోసం ఎదురుచూసే అర్ధాంగి రాక కోసం అతను కొన్నాళ్లుగా క్షణాలను నిరీ'క్షణా లు'గా అనువదించుకుంటున్నాడంటే అతిశయోక్తి ఏమాత్రం కాదు.

పోస్ట్‌లో తల్లితండ్రులు పంపిన పెళ్లికూతుర్ల ఫొటోల్లో ఒక్కటీ అతనికి నచ్చేవి కావు. ఒక్కరూ మనసుని తాకేవారు కాదు. నిజానికి, నరేంద్ర వెండితెరపై అందాలరబోసే ఛార్మి, ఇలియానా లాంటి సెల్యులాయిడ్ శిల్పాలను, సరస సౌందర్య అప్సరసలను అర్ధాంగిగా రావాలని కోరుకోవడం లేదు. అయితే, చూసీచూడగానే కించిత్ భావుక త్వాన్ని రెచ్చగొట్టి ఇన్నాళ్లూ గుండెల్లో గడ్డాలు పెంచుకుని తిష్టవేసుకుని కూర్చున్న సృజనశీలిని తట్టిలేపగల ఒకే ఒక అందం కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురుతెన్నులు చూస్తున్నాడు.


దాంతో ఎన్నో సంబంధాలు వెతికినా ఓ పట్టాన కుదిరేవి కావు.

ఆఖరికి విసుగు చెందిన నరేంద్ర తల్లితండ్రులు 'ఈ పిల్లాడికి పెళ్లవుతుందా?' అని బెంగపడుతున్న తరుణంలో ఓ సంబంధం కుదిరింది. వధువు-హా రిక. బిఎ లిట్రేచర్. తెలుగుమాస్టారమ్మాయి.

నరేంద్ర కళ్లకి ఆమె అభిసారిక. వధువు తరపు వాళ్లు పంపించిన ఫొటో గ్రాఫ్‌లో మోడ్రన్ డ్రస్ లోనూ, పెళ్లి చూపుల్లో అందమైన కనికట్టు చీరకట్టు లోనూ పెళ్లికూతుర్ని చూసాడు నరేంద్ర. అటు ఆధు నికత, ఇటు సంప్రదాయం కలనేతగా ఆమె ఉందని ఉబ్బితబ్బిబ్బయ్యాడతను. అందుకే... మొదటి చూపులోనే మనసు పారేసుకున్నాడు. మరోమాట లేకుండా 'పిల్లనచ్చింద'ని చెప్పేసాడు నరేంద్ర.

ఎంతత్వరగా వీలైతే అంత త్వరగా ఆమెని తన జీవన నందనంలోకి ఆమనిలా రారమ్మని ఆహ్వా నించాలనుకున్నాడు. దాంతో... దగ్గర్లోని ముహూర్త మనగానే అగ్నిపత్రాలు రాసే వేసవిలోనే శుభ లేఖలు పంచాల్సిన పరిస్థితి. మండే ఎండల గ్రీష్మం లోనే జంటగా మారే స్థితి. తర్జనభర్జనలు పడ్డారు.

ఆఖరికి ఆ వేసవిలోనే పెళ్లి జరిపేందుకు ఇరు



వర్గాల పెద్దలు నిశ్చయానికొచ్చారు.

ఓ ముహూర్తాన్ని ఖాయపరుచుకున్నారు. ఆ క్షణం నుంచీ చకచకా పెళ్లిపనులు ప్రారంభమ య్యాయి. అప్పటివరకూ వేసవి అంటే మల్లెలు, మరువాలు, మధురఫలం మామిడి అని తెలిసిన నరేంద్రకి అధరఫలం గురించి కూడా ఆ వేసవి తెలి యజేసిందనే చెప్పాలి.

అలంకృత కళ్యాణమండపంపై బాపూగీసిన అందమైన నాయికానాయకుల్లా నరేంద్ర, హారిక.

పెళ్లికి విచ్చేసిన అతిథులు, ఆత్మీయులు,హి తులు, స్నేహితులు, సన్నిహితులతో ఆ ఆవరణ కళ కళలాడుతోంది.

వేసవి అగ్నితాపం ఓపక్క, జ్వాలలెగిసిపడుతున్న హోమగుండం మరోపక్క, వేడిమి, ఉక్కపోత.

అయినా... కొత్తజీవితానికి శ్రీకారం చుట్టు కుంటున్న సందడి, సంతోషం వధూవరులిద్దరిలోనూ.

పురోహితుల వేదమంత్రోచ్ఛటన ఆ వాతావర ణాకి శోభ తీసుకొస్తోంది.

సుశ్రావ్యంగా మోగుతున్న మంగళవాద్యాలు

మరోపక్క ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. అంతలోనే వినిపించిన 'మాంగల్యం తంతునానేనా...' మంత్రం. పూలబరువుతోనో, సిగ్గుతోనో తలొంచుకున్న హారికమెడలో మూడుముళ్లేసాడు నరేంద్ర... నిన్నటిదాకా ఒకరికొకరు తెలీకున్నా ఇపుడు ఒకరికొకరుగా, దంపతులుగా ముడిపడిపోయారు. 'ఇకపై ఇద్దరం ఒకట'నే మధురభావన ఇరువురి కళ్లలో కాంతిపుంజమై మెరుస్తోంది. ఆ మెరుపు వెలుగు చెక్కిళ్లదాకా పాకి తళుక్కుమనడం చూపరుల దృష్టిని దాటిపోలేదు.

పెళ్లిచూపులనుంచి పెళ్లిపుస్తకం దాకా సాగిన చకచకా సాగిన అద్భుత సన్నివేశాలు ఇపుడు నరేంద్రని ఒక్కచోట నిలువనీయడం లేదు. 'కలయో, వైష్ణవమాయో....!' అన్నచందంలా ఉందంతా.. అనుకున్నాడు తనలోతనే.

అపుడే మొదలైన జంట జావళి లోని సరిగమల మధురిమలను రుచి చూసేందుకు అతని మనసు వేగిరపడుతోంది.

పెళ్లి.....

వేర్వేరు ప్రాంతాల్లో పెరిగిన ఇద్దర్ని ఒకటి చేసే పవిత్ర క్రతువు. జీవితంలోకి ఆమనిరుతువు అరుదెంచిందని చెబుతూ... వయసుముచ్చటలను గౌరవప్రదంగా తీర్చుకునేందుకు సమాజం నుంచి స్త్రీ పురుషులిద్దరూ పొందే ఓ అనుమతి. పెద్దల ఆశీర్వాదంతో మూడో పురుషార్థ స్వీకరణోత్సవం అది.



'ఇకపై మీరిద్దరూ భార్యాభర్తలు.. ఆశలు, ఆశయాలు కలబోసుకుంటూ, ఇష్టాయిష్టాలు ఇచ్చిపుచ్చుకుంటూ, రుచులు, అభిరుచులు పంచుకుంటూ, ఒకే మాట, ఒకే బాట, ఒకే గమ్యంగా ఒకే కప్పుకింద నూరేళ్లపాటు సహజీవన సౌభాగ్యాన్ని అందుకోవాలంటూ బంధుజనమంతా నిండుమనస్సుతో ఆకాంక్షించారు.

ఇపుడు కుమారి హారిక శ్రీమతి. ఇంకా చెప్పాలంటే హారికానరేంద్ర.

వేనవేల నక్షత్రాలను ఇంద్రనీలమణుల్లా అలంకరించుకున్న ఆకాశం. కుండపోతగా వెన్నెలధార. సరిగ్గా అపుడే నరేంద్ర జీవితంలోకి ఓ పరవశాల తుపాను వళ్లుమరచి పరవళ్లు తొక్కుతూ అరుదెంచింది. దాంతోపాటూ పరిమళాల పెనుసునామి సైతం నేనున్నానంటూ ప్రత్యక్షమైంది.

ఉక్కిరిబిక్కిరవుతున్నాడు నరేంద్ర.

గతంలో ఎన్నో రాత్రులు అనుభవంలోకి వచ్చినా... మున్నెన్నడూ ఎరుగని అనుభవాలను మూటగట్టుకోమంటూ విచ్చేసిన ఏకాంతరాతిరి ఇది. ఇపుడది అతన్ని సాదరంగా స్వాగతించింది. గదిలో ఏకశయ్యమీద ఒంటరిగా ఆసీనుడయ్యాడు నరేంద్ర. అతని ఎదురుచూపులకు ఫలితమన్నట్లు దివినించి దిగివచ్చిన దేవకన్యలా గదిలోకి వచ్చింది హారిక. ఆమె పాదాలు కదులుతుంటే శ్రావ్యమైన సంగీతధ్వని.

హృదయరంజకంగా కాలి అందెల రవళి, జతగా చిరుసవ్వడి చేస్తూ కాళ్లకు కొత్త అలంకారణమైన మెట్టెలు.

నరేంద్ర హృదయతంత్రులను విశేషప్రజ్ఞాపాటవాలున్న వైణికురాలు నెమ్మదిగా, అతి నెమ్మదిగా మీటుతున్న అనుభూతి. సుస్వరాలుగా మారుతున్న రసగీతి.

నరేంద్ర కళ్లెత్తి తేరిపారా ఆమెవంక చూసాడు.

తెల్లచీర, పాలగ్లాసు, నల్లని జడలో తెల్లని మల్లెల విరులు, విశాలమైన కళ్ల చుట్టూ అందమైన హద్దులు గీస్తూ నల్లని కాటుక రేఖలు, చెక్కిట పూసిన ఎర్రని మందారాలు, చేతికి కొమ్మలేకుండా అరుణిమలద్దిన గోరింటాకు, కాళ్లపారాణి... వెరసి సరస సౌందర్యం.

'దూరంగా నిలబడ్డావేం.. ఇలా,రా!' పిలిచాడు నరేంద్ర.

ఆమె రాలేదు. నేలచూపులు చూస్తూ కాలిబొటనవేలితో రంగవల్లులు దిద్దుతోంది.

నెమ్మదిగా లేచాడు నరేంద్ర. ఆమె దగ్గరికి వెళ్లాడు. ఆమెను పొదివి పట్టుకున్నాడు. చిగురుటాకులా కంపించిపోయిందామె. తొలిసారి పురుష స్పర్శ కాబోలు.

ఆమె భుజంపై చేయివేసి మంచం దగ్గరికి నడిపించాడు నరేంద్ర. ఆమె అతని పక్క కూర్చుంది. కొలిమిదగ్గర కూర్చున్న ఫీలింగ్. పైన ఫాన్ ఎంత జోరుగా తిరుగుతున్నా ఇద్దరికీ చెమట పడుతోంది.

ఒకరినొకరు అలా చూస్తూనే కరిగినీరవుతున్నారిద్దరూ.

ఆమె చేతిలోని పాలగ్లాసందించింది.

''పాలెందుకు?'' అడిగాడు నరేంద్ర.

ఆమె జవాబివ్వలేదు. నవ్వి ఆమె చేతిలోని పాలగ్లాసునందుకుంటూ అన్నాడిలా... 'ఈరాత్రి మొదటిరాత్రి కదా! ఆలసిన శరీరాలకు కాస్తంత బలం చేకూర్చాలని...'

ఆ మాటలెందుకో అసహజంగా ఉన్నాయనిపించింది నరేంద్రకి. ఫక్తు సిన్మాభాషలా మాట్లాడాననుకున్నాడతను. అవును, మరి! సిన్మాలు సామాజిక జీవనానికి దిశానిర్దేశం చేస్తున్నాయి కదా! సిన్మాలు చూసి ఫాసన్‌లు వంటబట్టించుకోవడం, 'ఐలవ్‌యూ' చెప్పడం, ఎస్‌ఎంఎస్‌లు పంపించడం, జంటలను వెతుక్కోవడం, శోభనాలు చేసుకోవడం... అంతా సినిమా సంస్కృతే.

'ఎవరో రాసిన డైలాగులు బట్టీయం పట్టినట్లు చెప్పేయడం కాకుండా.. సొంతంగా బతకాలి..' అనుకున్నాడు నరేంద్ర.

కొద్ది క్షణాల బిడియం.

కొత్తకదా!

పెళ్లిమండపం మీద చాలీచాలని పీటమీద ఒళ్ళూఒళ్లూ తగులుతున్నట్లు కూర్చున్నా... పెళ్లి తర్వాత కారులో ఊరేగింపుగా గతుకులరోడ్డుపై సాగినా... కావలసినంత దగరితనం కుదరలేదు.

'ఇపుడు ఈ ఏకాంతంలో... ఇద్దరి మధ్యా ఉన్న దూరం ఇంక దూరం కావాలి...' అనుకున్నాడు నరేంద్ర.

ఆమె చేతిని తనచేతిలోకి తీసుకున్నాడు. స్పర్శ సుఖంగానే ఉంది.

అపుడే నేర్చుకుంటున్న శరీరభాష అది.

అతనికేదో మత్తుగా, గమ్మత్తుగా ఉంది.

తెలుగుమాస్టారమ్మాయి తెరచిన పుస్తక భాండాగారంలా ఉంది.

ఓవేపు నుంచి చూస్తే చందోబందోబస్తు సింగారించుకున్న 'శృంగారనైషధం'లా, మరోవేపు అల్లసాని అల్లికజిగిబిగిలా, ఇంకోవేపు పదబంధాల ప్రబంధం 'మనుచరిత్ర'లా, ఇంకా తిలక్ 'అమృతం కురిసిన రాత్రి'లా, దేవులపల్లి 'ఊర్వశి'లా నారాయణరెడ్డి 'కర్పూరవసంతరాయులు'లా... అలరిస్తోంది హారిక.

'ఇపుడే అక్షరాభ్యాసం చేసిన తాను ఇచ్చి పుస్తకా

## కామెడీ బాటలో మిస్ చెన్నయ్....

మిస్ చెన్నయ్ త్రిష ప్రేమకథా చిత్రాలు, సీరియస్ పాత్రలకు ఫుల్‌స్టాప్ పెట్టేసి, కామెడీ చిత్రాల వైపు దృష్టి మళ్ళించినట్టుంది. హిందీలో 'కట్టా మిఠా' అనే కామెడీ చిత్రాన్ని మొట్టమొదటిసారిగా చేస్తోంది. ఈ సినిమా మీద బోలడన్ని ఆశలు పెట్టుకుంది. సీరియస్ పాత్రలతో పాటు కామెడీ చిత్రాలలో కూడా తనను ప్రేక్షకులు బాగా ఆదరిస్తారని నమ్ముతోంది. ఆ సినిమా విడుదలైతే తప్ప త్రిష నమ్మకం ఎంత వరకు నిజమో తెలియదు. కాగా తెలుగు, తమిళ, హిందీ చిత్రాలలో బిజీగా ఉన్న త్రిష ఫిజిక్‌ని కాపాడుకునేందుకు ఇలియానా బాటలోనే పయనిస్తోంది. త్రిష కూడా క్రమం తప్పకుండా యోగా చేస్తుందట! యోగాతో సరిపెట్టుకోకుండా పోషకాహారం, ఇతర ఎక్సర్‌సైజులు గట్రా చేసి తన ఫిజిక్‌ను నాజుకుగా కాపాడుకుంటోందట! నాజుకైనా శరీరాకృతి కోసం తాను చాలా త్యాగాలు చేసానని చెబుతోంది. తన కిష్టమైన ఆహారాన్ని సైతం త్యాగం చేసిందట! ప్రేక్షకుల ఆదరణ కోసం కష్టాలను ఓర్చుకొని, త్యాగాలకు పాల్పడుతున్న త్రిష ఆశ నెరవేరుతుందో లేదో చూడాల్సిందే!

లెపుడు చదువుతానో...' అనుకున్నాడు నరేంద్ర. ఆమెని తేరిపారా చూస్తున్నాడతను. ముఖపత్రం నుంచీ నఖచిత్రం వరకూ అన్నీ అందాలే. అందాలకే అందాలు. ఆ పరువాలు నేత్ర పర్వాలు.

శంఖాకారపు మెడ... ఆ మెడ చుట్టూ తాను కట్టిన పసుపుతాడు. చూపులు కాస్తంత కిందికి జారిస్తే... ఎత్తయిన రెండు గిరిశిఖరాలను దాచేస్తూ పయ్యెద. ఆ తెరచాటు తొలగిస్తే... ఉత్పలమాల లాంటి రెండు పద్యాలు. అంత సులువుగా కొరుకుడు పడననే తెలుగు చందస్సులాంటి పాలపుంతలు. కళ్లింతలు చేసుకుని అలా చూస్తూ ఉబ్బితబ్బిబ్బవుతున్న ఆవేళలో 'ఏంచేస్తూ ఉన్నావంటూ...' ప్రశ్నిస్తూ... పెరటివేపు సగం తెరచి ఉన్న కిటికీ లోంచి గ్రీటింగిస్తున్న వెన్నెలకిరణం.

అంతే!

అక్షరాభ్యాసం నాడే ఆవకాయ తిన్న చందంలా నరేంద్ర ఒక్కో పుస్తకాన్ని తెరచి చూడడం ప్రారంభించాడు.

ఇపుడతని చేతల్లో, చేతుల్లో అక్షరాలా మైనం ముద్దలా కరిగి, ఒరిగి, ఒదిగిపోయింది హారిక.

ఇపుడతను ఆమె నుదుటిపై ముద్దుపెట్టాడు. అది అరుణారుణ కుంకుమలా మారింది. పెదవిపై ముద్దుపెట్టాడు. అది తేనెమధురిమైంది. చెక్కిలిపై ముద్దు పెట్టాడు. ఎర్రెర్రని సిగ్గుల గులాబీమొగ్గయింది. గళసీమలో ముద్దుపెట్టాడు. కంఠహారమైంది. పయ్యెదపై ముద్దుపెట్టాడు. మహిమాలయం హిమాలయాన్నే తలపించింది. ఇంకా కిందికి జారుతూ బొడ్డుపై ముద్దుపెట్టాడు. వెన్నెట్లో గోదారితిన్నెనే గుర్తుకు తెచ్చింది.

ఇంకా... ఇంకా కిందికి వెడుతుంటే.. పాదాలకు నేలతాకని అనుభూతి. పాతాళానికి కూరుకుపోతున్న ఫీలింగ్.

గాలిలో తేలిపోతున్నట్లనిపించింది నరేంద్రకి.

సరిగ్గా అపుడే అతనికి అర్థమైంది ప్రతి విషయాన్నీ భాషలోకే అనువదించవలసిన అవసరం లేదని. సమయం, అవసరాలను బట్టీ కంటిచూపుల ద్వారా, కొంటె సైగల ద్వారా మదిలో భావాలను వెల్లడి చేయొచ్చని.. తెలియచెప్పొచ్చని, తెలుసుకోవచ్చని, తెల్పుకోవచ్చనీ.

హారిక కాపురానికొచ్చిన ఆర్నెల్లకు ఓరోజు–

మహిళల క్రియాత్మక సంకేతాలు ప్రమోదంలోనే కాదు... ఒక్కోసారి ప్రమాదంలో కూడా పడేస్తాయన్న సంగతి అనతికాలంలోనే నరేంద్రకి అర్థమైంది.

ఆరోజు ఆకలితో నకనకలాడుతూ ఇంటికొచ్చాడు నరేంద్ర.

డ్రాయింగ్‌రూంలో దర్జాగా కూర్చుని తలగడ గలీబుపై 'స్వీట్‌డ్రీమ్స్' అన్న అక్షరాలు అందంగా అల్లుతోంది హారిక.

''ఏమోయ్... ఆకలిగా ఉంది.. అన్నం పెట్టు'' అడిగాడు నరేంద్ర.

ఆమె మాటాడలేదు. తనపనితాను చేసుకుంటోంది. ఆఫీస్ డ్రస్ విప్పి షరాయి, బనీన్ వేసుకుని పెరట్లోకి వెళ్లి ముఖం, కాళ్ళుచేతులు కడుక్కుని తుడుచుకుంటూ వచ్చి మళ్లీ అడిగాడు నరేంద్ర.

ఆమె జవాబు చెప్పలేదు. ఇక, లాభం లేదనుకుని వంటింట్లోకి వెళ్లి గిన్నెలపై మూతలు తెరచి చూసాడు. అన్నం గిన్నె ఖాళీ. కూరలు, పప్పు, సాంబారు... ఏమీ లేవు.

డ్రాయింగ్‌రూంలోకి వచ్చాడు నరేంద్ర. అప్పటికి తాను కుట్టిన గలీబును తలగడకు అలంకరించే పనిలో పడింది హారిక.

''అన్నం వండలేదా?''

''లేద''న్నట్లు తలూపింది హారిక.

''ఏం''? అడిగాడు కాస్తంత కోపంగా నరేంద్ర.


''ఇంట్లో శ్రీమతి అన్నం వండలేదంటే ఆరోజు అయ్యగారు ఆమెను హోటల్‌కి తీసుకెళ్లాలని అర్థం..'' అంది గోముగా హారిక.

''ఆ విషయం పొద్దున అనుకోలేదు కదా!'' అన్నాడు నరేంద్ర.

''పెళ్లయి ఇన్నాళ్లయింది. కాపురానికొచ్చి ఇన్ని రోజులైంది. కనీసం భార్యని ఓ సాయంసమయం వేళ వాహ్యాళికి తీసుకెళ్లాలని, అదేదారిలో ఏ హోటల్‌కో తీసుకెళ్లి భోజనం పెట్టించాలని అనుకోలేదే నాడు మీరు. ఓరోజు ఇంట్లో వంటమానేస్తే కడుపు కాలి భోజనానికి మీరే తీసుకెడతారని... అర్థం చేసుకోరూ!'' అంది హారిక నవ్వుతూ.

ఓ పదినిముషాల తర్వాత అతనిపై ఆమె చేయి వేసింది. ఆ సంకేతం అర్థమైంది నరేంద్రకి. 'ఇపుడెందుకు రెచ్చగొడుతున్నావ్?' అని అడగబోయి... కోరి కొరివితో తలగోక్కోవడం దేనికని ప్రశ్నవేయడం విరమించి... కాగల కార్యంవేపు మొగ్గు చూపించాడు.

ఆమెను బిగియారా కౌగిలించుకుని ముద్దుల్తో ముంచెత్తుతూ అనంతానంతానందలోకాలదారులు



## అదృష్టం మీద నమ్మకం లేదు!

తెలుగు, తమిళ, హిందీ చిత్రాలలో పోటీ లేకుండా దూసుకుపోతున్న అసిన్‌కు అదృష్టం మీద నమ్మకం లేదట! 'నా విజయాలకి కారణం నా అదృష్టం అనుకుంటే పొరపాటే' అంటోంది అసిన్. 'నేను కష్టపడ్డాను ఫలితం సక్సెస్ రూపంలో లభించింది. అంతే గానీ కష్టపడకుండా, అదృష్టాన్ని మాత్రమే నమ్ముకుంటే విజయాలు రావు' అంటూ స్పష్టం చేస్తోంది. ఇటీవల కొందరు జ్యోతిష్కులు అసిన్ పేరులో కొద్దిపాటు మార్పులు చేసుకుంటే మరిన్ని విజయాలు సొంతం చేసుకోవచ్చని ఆమెకు సూచించినా, అవన్నీ మూఢ నమ్మకాలంటూ కొట్టిపారేసిందట! ప్రేక్షకుల అభిమానం ఉన్నంత వరకూ తన విజయాలకు ఏమాత్రం ఢోకా లేదంటూ ధీమా వ్యక్తం చేస్తోంది.

వెతుకుతున్న వేళలో, హేలలో అతని చెవిలో గుసగుసగా అంది హారిక– 'మదిలో మెదిలే భావాలకు భాషే ఆలంబనైనా... అన్నింటినీ భాషలోనే చెప్పం. స్పర్శలు, సంకేతాలు, సైగలు భాషకు పర్యాయాలు...'

''ఇంట్లో వంట మానేస్తే హోటల్‌కి తీసుకెళ్లమని అర్థమా? సింబాలిక్‌గా ఇలా చెప్పడం దేనికో?'' అన్నాడు నరేంద్ర కాస్త కోపంగా, ఆమెని హోటల్‌కి తీసుకెడుతూ.

అతని ప్రశ్నకి వెన్వెంటనే హారిక స్పందించలేదు.

అయితే... ఆరాత్రే అతనికి సమాధానం లభించింది. అర్ధరాత్రి వేళ హఠాత్తుగా మెలకువొచ్చి మరో ఆకలి విజృంభించేసరికి.. పక్కనే ఆదమరిచి నిద్రపోతున్న హారిక గుండెలమీద చేయివేసాడు నరేంద్ర.

అలా చెయ్యి వేయడంలో అంతరార్థం– 'ఈ రాత్రి నువ్వుకావాలి...' అని.

'అన్ని భావాలనూ భాషలోకి అనువదించలేం కదా! కొన్నింటిని ఇలా సంకేతాల ద్వారా తెలియజేస్తుంటాం. ఈ విషయంలో హారికే స్ఫూర్తి' అనుకున్నాడు నరేంద్ర.

ఆమె కదలలేదు. మెదలలేదు. పెదవి విప్పి పలకలేదు. నరేంద్ర చేతుల అల్లరి చేతల్లోకి మారలేకపోయింది. ఎంతగా మొరపెట్టుకున్నా ఆమె కనికరించలేదు. అరగంటసేపు మొరపెట్టుకున్నా పరిస్థితిలో మార్పు రాకపోయేసరికి అటు తిరిగిపడుకున్నాడు నరేంద్ర.

''అవునవును...'' అన్నాడు నరేంద్ర బిగువైన పాలపుంతల్లో చిక్కుకుపోయిన ముఖాన్ని పైకి తీయడం ఇష్టంలేక.

సరిగ్గా అపుడే దూరాన్నుంచి ఓ పాట వినిపిస్తోంది సుశ్రావ్యంగా. ఎవరో ఎఫ్‌ఎం పెట్టారు కాబోలు.

'వెన్నెల మాటాడునా.. కురిపించును చల్లదనాలు...

మల్లిక మాటాడునా... వెదజల్లును పరిమళాలు....'

*


చిరునామా:

పివిడిఎస్ ప్రకాష్,

**12-11-297**, వారాసిగూడ,

సికింద్రాబాద్

సెల్: **90005 44160**